## షెర్లక్ హోమ్స్ పరిశోధన

# ఎ స్టడీ ఇన్ స్కార్లెట్

సర్ ఆర్థర్ కానన్ డాయల్




అనువాదం : కె.బి.గోపాలం



# ఎ స్టడీ ఇన్ స్కార్లెట్


రచన

సర్ ఆర్తర్ కానన్ డాయ్ల్

కె.బి.గోపాలం



క్రియేటివ్ లింక్స్ పబ్లికేషన్స్

హైదరాబాద్

మొదటి భాగం

# ఎ స్టడీ ఇన్ స్కార్లెట్

## మిస్టర్ షెర్లక్ హోమ్స్

నేను 1878లో లండన్ యూనివర్సిటీ నుంచి డాక్టర్ ఆఫ్ మెడిసిన్ పట్టా తీసుకున్నాను. అక్కడినుంచి, సైన్యంలో సర్జన్‌లకు నిర్దేశించిన కోర్స్ కొరకు నెట్‌లీ వెళ్లాను. అక్కడే చదువు పూర్తయింది. అయిదవ నార్తంబర్‌లాండ్ ఫుగిలియర్స్ అనే పటాలంలో అసిస్టెంట్ సర్జన్‌గా నన్ను నియమించారు. ఆ సయయంలో ఆ రెజిమెంట్ భారతదేశంలో ఉంది. నేను అక్కడికి వెళ్లి చేరేలోగా రెండవ ఆఫ్ఘాన్ యుద్ధం వచ్చిపడింది. బొంబాయిలో దిగిన నాకు, పటాలం శత్రుదేశానికి బయలుదేరిందని తెలిసింది. కనుమల గుండా అది ఎంతో ముందుకు వెళ్లింది. నాలాంటి పరిస్థితిలోనే ఉన్న మరికొందరితో బాటు నేనూ బయలుదేరి క్షేమంగా కాందహార్ చేరుకోగలిగాను. అక్కడ రెజిమెంట్‌ను కనుగొన్నాను. వెంటనే కొత్తపనిలోకి ప్రవేశించాను.

అక్కడి వ్యవహారం చాలామందికి గౌరవాన్ని, పదవిలో ఉన్నతిని అందించింది. నాకు మాత్రం దురదృష్టమూ, ఆపదలు తప్ప మిగలలేదు. నన్ను బ్రిగేడ్ నుంచి తొలగించి బెర్క్‌షైర్‌కు మార్చారు. దానితో మైలాండ్ యుద్ధంలో పాలుగొన్నాను. ఆ యుద్ధం ప్రాణాంతకమయింది. అక్కడ నాకు భుజంలో ఒక బులెట్ తగిలింది. అది ఎముకను పొడిగా చేసి, రక్తనాళాన్ని తాకింది. నేను హంతకులయిన నాజీలకు పట్టుబడి ఉండేవాడినే. ఆ ఆర్డర్లీ, ముర్రే చూపించిన భక్తి, ధైర్యం నన్ను కాపాడాయి. అతను నన్నొక సరుకు

రవాణా గుర్రం మీద అడ్డంగా వేసి, క్షేమంగా బ్రిటిష్ లైన్స్ దాకా తెచ్చాడు.

నొప్పికీ, ఎంతోకాలంపాటు ఎదురయిన కష్టాలకు తట్టుకోలేక బలహీనపడిన నన్ను, మరెంతోమంది గాయపడిన వారితోబాటు పెషావర్‌కు తరలించారు. అక్కడ నేను పుంజుకుని వార్డులలో తిరగగలిగేంత వరకు బాగుపడ్డాను. అప్పుడప్పుడు వరండాలో ఎండలో కాగగలిగాను. భారతదేశం మనకు అందించిన ఎంటరిక్ ఫీవర్ నాకూ తాకింది. నెలల పాటు నా బతుకు అధ్వాన్నమయింది. చివరకు నేను నేనై కోలుకుంటూ ఉంటే, నా బలహీనత, బక్కచిక్కిన తీరు చూచి మెడికల్ బోర్డ్‌వారు, నన్ను ఇంగ్లండ్ పంపించడంలో ఒక్క దినం కూడా జాప్యం జరగకూడదని నిర్ణయించారు. కనుక నన్ను ఓరోంటెస్ అనే సైన్యం నౌకలో పంపించేశారు. నేను తరువాత పోర్ట్సమవుత్ జెట్టీకి చేరుకున్నాను. నా ఆరోగ్యం తిరుగులేకుండా నాశనమయింది. కానీ, తరువాతి తొమ్మిదినెలలపాటు ఆరోగ్యాన్ని మెరుగుపరిచే ప్రయత్నంలో గడపవచ్చునని పితృసమ ప్రభుత్వంవారు శెలవిచ్చారు.



ఇంగ్లండ్‌లో నాకు చుట్టాలు లేరు, పక్కాలు లేరు. నేను గాలిలాగ స్వతంత్రుడిని. లేదంటే ఒక మనిషి రోజుకు పదకొండు షిల్లింగుల అలవెన్స్‌తో ఉండగలిగినంత స్వతంత్రం అనవచ్చు. ఈ స్థితిలో నేను సహజంగానే లండన్ చేరుకున్నాను. ఆ మురికిగుంటలోకి సామ్రాజ్యంలోని పనిలేని వాళ్లంతా నాటకంగా వచ్చి చేరుతారాయె. అక్కడ నేను స్ట్రాండ్‌లోని ఒక ప్రైవేట్ హోటేల్‌లో, సుఖమూ, అర్థమూ లేని అస్తిత్వాన్ని కొనసాగిస్తూ, వీలయినంత డబ్బు ఖర్చుపెడుతూ, ఉండవలసిన కంటే ఎక్కువ సుఖంగానే కొనసాగాను. నా ఆర్థికపరిస్థితి చాలా ప్రమాదకరంగా మారింది. నేను ఆ మహానగరాన్ని వదిలి ఎక్కడో పల్లె ప్రాంతానికి చేరాలి, లేదంటే నా బతుకు తీరును పూర్తిగా మార్చుకోవాలని నాకు అర్థమయిది. ప్రత్యామ్నాయాల్లో రెండవదాన్ని ఎంచుకుని, నేను హోటేల్‌నుంచి బయటపడ్డాను. తక్కువ ఖర్చుతో నడిచే మరో నివాసాన్ని వెదుక్కున్నాను.

సరిగ్గా నేనీ నిర్ణయానికి వచ్చిననాడే, క్రైటీరియన్ బార్ దగ్గర నిలబడి ఉండగా, ఎవరో నా భుజం తట్టారు. తిరిగి చూస్తే, స్ట్రాంఫర్డ్ అనే యువకుడు. అతను బార్ట్స్‌లో నా దగ్గర డ్రెస్సర్‌గా పనిచేశాడు. ఒక ఒంటరి మనిషికి, లండన్‌లాంటి అరణ్యంలో స్నేహంగల ముఖం కనిపించిందంటే సంతోష కరమయిన సంగతి. పాతరోజుల్లో స్ట్రాంఫర్డ్ నాకేమంత దగ్గర కాదు. కానీ ఇప్పుడు మాత్రం నేనతడిని ఉత్సాహంగా పలకరించాను. అతను కూడా, నేను కలిసినందుకు సంతోషం ఉన్నట్టే కనిపించాడు. ఆ సంతోషపు వెల్లువలో నేనతడిని, హోల్‌బోర్న్‌లో నాతోపాటు భోజనానికి రమ్మని పిలిచాను. ఇద్దరమూ బండిమీద బయలుదేరాము.

'ఇంతకూ ఏం చేస్తున్నావు? వాట్సన్' అతను ఆశ్చర్యాన్ని దాచే ప్రయత్నం చేయకుండా అడిగాడు. మేం లండన్ వీధుల రద్దీలో ముందుకు సాగుతున్నాం. 'నీవు గడకర్రంత సన్నగానూ నట్ అంత నలుపుగానూ అయ్యావు' అన్నాడతను.

నేను నా సాహసయాత్ర గురించి అతనికి టూకీగా చెప్పాను. మేం గమ్యానికి చేరే సమయానికి నా గాథ ముగియనే లేదు.

నా దురదృష్టగాథను విన్న తరువాత అతను 'అయ్యో అన్యాయం! ఇప్పుడేం చేస్తున్నావు' అన్నాడు.

'ఇంటికొరకు వెదుకుతున్నాను. తక్కువ ధరలోనే కాస్త సౌకర్యంగా ఉండేచోటు దొరుకుతుందేమోనన్న సమస్యకు సమాధానం వెదుకుతున్నాను' జవాబిచ్చాను.

'చిత్రంగా ఉంది. ఇవాళ ఈ రకమయిన మాట అన్న రెండవ మనిషివి నీవు' అన్నాడు అతను.

'మొదటి అతను ఎవరు?' నేను అడిగాను.

'అసుపత్రిలో రసాయన పరిశోధనశాలలో పనిచేస్తున్నాడొకతను. అతనికి మంచి చోటు దొరికింది. అందులో వాటా పంచుకునేందుకు ఎవరూ దొరకడం లేదని వాపోతున్నాడు. అతనికేమో అది తలకు మించిన ఖర్చు".

'ఆహా! అతను గదులనీ, ఖర్చులనీ పంచుకోదలుచుకుంటే, నేనే సరయిన వాడిని. నేనూ ఒంటరిగా ఉండడం కన్నా ఒక పార్ట్‌నర్ ఉంటే బాగుంటుందనుకుంటున్నాను' నేను అరిచాను.

స్ట్రాంఫర్డ్ తన వైన్‌గ్లాస్ మీద నుంచి నా వేపు చిత్రంగా చూచాడు. 'నీకు షెర్లక్ హెూమ్స్ గురించి ఇంకా తెలియదు. అతడితో చాలాకాలం ఉండాలని అనుకోవేమో' అన్నాడతను.

'ఏం? ఎందుకని అట్లాగన్నావు?'

'నేను అతనిగురించి ఏమీ అనలేదు. అతని ఆలోచనలు ఒక మాదిరిగా ఉంటాయి. అతనికి సైన్సులోని కొన్ని అంశాల్లో ఆసక్తి ఉంది. నాకు తెలిసి నంతవరకూ అతను డీసెంట్ మనిషే.'

'వైద్యం విద్యార్థి అనుకుంటాను' నేనన్నాను.

'లేదు. అతనేం చదవాలనుకుంటున్నదీ నాకు తెలియదు. అతనికి అనాటమీ బాగా వచ్చు. మంచి కెమిస్ట్ కూడా. నాకు తెలిసినంతవరకూ అతను మెడికల్ క్లాసులకు మాత్రం పోలేదు. అతని చదువుతీరు చిత్రంగా ఉంటుంది. అందరికీ అందని తెలివిని అంతేలేకుండా స్వంతంచేసుకున్నాడు. అది ప్రొఫెసర్లకే ఆశ్చర్యంగా ఉంటుంది.

'అతనేం చదవబోతున్నాడని నీవెప్పుడూ అడగలేదా?' నేనడిగాను.

'లేదు. అతడి నుంచి మాటలు రాబట్టడం సులువుకాదు. అతనికి నచ్చితేమాత్రం భలేగా మాట్లాడుతుంటాడు.'

'నేనతడిని కలవాలి. నేను కలిసి ఉండడమంటూ జరిగితే, కష్టపడి చదివే మనిషీ, నెమ్మది స్వభావంగల వారిని ఇష్టపడతాను. గోలను భరించేంత శక్తి నేనింకా పుంజుకోలేదు. నేను బతికినంత కాలానికి సరిపడ గోల, గత్తరలను ఆఫ్ఘనిస్తాన్‌లోనే అనుభవించాను. ఈ నీ స్నేహితుడిని కలవడం ఎట్లా?'

'అతను లేబరేటరీలోనే తప్పక ఉంటాడు. రాకుంటే వారాలపాటు రాడు. వస్తే పొద్దుటి నుంచి రాత్రిదాకా అక్కడే పనిలో ఉంటాడు. కావాలంటే, భోజనం తర్వాత ఇద్దరమూ వెళదాము' నా నేస్తం బదులిచ్చాడు.

'తప్పకుండా' జవాబిచ్చాను. సంభాషణ మరేవో విషయాల మీదకు మళ్లింది.

హెూల్‌బోర్న్ నుంచి ఆసుపత్రికి వెడుతుంటే, నేను కలిసి ఉండాలను కుంటున్న పెద్దమనిషి గురించి స్టాంఫర్డ్ మరికొన్ని విశేషాలు చెప్పాడు.

'నీకు అతనితో కుదరకపోతే నన్ను మాత్రం నిందించకూడదు. అప్పు డప్పుడు లేబరీటరీలో కలిసినందుకు తప్ప అతని గురించి నాకేమీ ఎక్కువగా తెలియదు. కలిసి ఉండే ప్రస్తావన నీది. అందులో నా బాధ్యత ఏమాత్రం లేదు' అతనన్నాడు.

'మాకు కుదరకుంటే విడిపోవడం సులభమే గద' జవాబిచ్చాను. ఈ వ్యవహారం నుంచి చేతులు కడుక్కుంటున్న తీరు వెనుక ఏదో కారణం ఉందని నాకనిపిస్తుంది' అని కూడా అన్నాను అతనివేపు గట్టిగా చూస్తూ. 'అతని స్వభావం మరీ విపరీతమా? ఏమిటి? నీవేమీ మాట దాచనవసరం లేదు'.

'వివరింప వీలుగాని సంగతులను వివరించడం సులభమేమీ కాదు' అతను నవ్వుతూ అన్నాడు. 'నా అభిరుచుల ప్రకారమయితే హోమ్స్ కొంచెం అతి సైంటిఫిక్ అనిపిస్తుంది. అది దారుణంవేపు దారి తీస్తుంది. అందులో ఏ మాత్రం దుర్బుద్ధిలేకుండా, అతను ఒక నేస్తానికి సరికొత్త ఆల్కలాయిడ్ ఒక చిటికెడు ఇచ్చి తినమనగలడని నేను ఊహించగలను. అది కేవలం పరిశోధనదృష్టితోనూ, దాని ప్రభావాన్ని సరిగ్గా గుర్తించడానికి మాత్రమేనూ అని నీకు అర్థమయే ఉంటుంది. న్యాయంగా చెప్పాలంటే, అతను రసా యనాన్ని సిద్ధంగా తానే మింగుతాడు కూడా. అతనికి సరయిన సమాచారం పట్ల మరీ ప్రేమ ఉందని నాకనిపిస్తుంది."

'నిజంగానా?'

'అవును. కానీ అది కొంచెం హద్దులు మీరుతూ ఉంటుంది. డిసెక్టింగ్ రూమ్స్‌లో శవాలను కర్రతో కొట్టడం మాత్రం, మరీ విడ్డూరంగా ఉంటుంది.'

'శవాలను కొట్టడమా?'

'అవును. మరణం తరువాత గాయాలు ఎంతవరకు వీలవుతాయని తెలుసుకోవడానికి. అతనలా చేయడం నేను కళ్లతో చూచాను.'

'అయినా అతను వైద్యం చదవడం లేదంటావు నీవు'.

'లేదు. అతని చదువు లక్ష్యం ఏమిటో దేవుడెరుగు. అదుగో వచ్చేశాం. మరి నువ్వు అతని గురించి నీ అభిప్రాయాలను ఏర్పాటు చేసుకోవచ్చు. అతనీ మాటలంటూ ఉండగా మేమొక సన్నని గొందిలోకి మళ్లాము. ఒక చిన్న ద్వారంలోంచి వెళితే లోపల ఒక గొప్ప ఆసుపత్రిలోని ఒక విభాగానికి

దారి తీసింది. నాకది తెలిసిన వాతావరణం. ఒక మెట్ల వరుసనెక్కుతూ వెళ్లి పొడవాటి కారిడార్‌లోకి ప్రవేశించాము. గోడలకంతా తెల్లని రంగు, తలుపులకు మాత్రం మరో రంగువేసి ఉంది. అటు చివరన ఆర్చ్ కింద దారి రెండుగా చీలింది. అక్కడే కెమికల్ లేబొరేటరీ ఉంది.

అది చాలా ఎత్తయిన హాలు. నిండా లెక్కలేనన్ని సీసాలున్నాయి. తక్కువ ఎత్తగల వెడల్పాటి బల్లలు ఎక్కడ బడితే అక్కడ ఉన్నాయి. వాటిమీద రిటార్ట్‌లు, టెస్ట్ ట్యూబ్‌లు, నీలం మంటలతో బున్సెన్ బర్నర్‌లు ఉన్నాయి. మొత్తం గదిలో ఒకే ఒక విద్యార్థి ఉన్నాడు. దూరంగా ఒక బల్లమీద వంగి తన పనిలో నిమగ్నుడయి ఉన్నాడు. మా అడుగులధ్వని విని చుట్టూ చూచి ఎగిరి లేచి నిలుచున్నాడు. 'కనుగొన్నాను, కనుగొన్నాను' అంటూ సంతోషంగా నా సహచరునికి చెప్పసాగాడు. చేతిలో ఒక టెస్ట్ ట్యూబ్‌తో అతను మావేపు ఎదురుగా వచ్చాడు. 'ఒక్క హిమోగ్లోబిన్‌తో ప్రెసిపిటేట్ అయ్యి, మరే పదార్థానికీ కాని రీయేజెంట్‌ను కనుగొన్నాను!' అన్నాడతను. అతనికొక బంగారం గని దొరికినా, ముఖం మీద అంత సంతోషం కనిపించేది కాదు.

'ఈయన డాక్టర్ వాట్సన్, మిస్టర్ షెర్లక్ హెూమ్స్' పరిచయంగా అన్నాడు స్టాంఫర్డ్.

'ఎలాగున్నారు?' అతను సాదరంగా అడిగాడు. అతను నా చేతిని పట్టుకున్న తీరుకు నేనేమీ అతడిని పొగడ దలుచుకోలేదు. 'మీరు ఆఫ్ఘానిస్తాన్‌లో ఉండేవారా?' అడిగాడతను.

'ఆసంగతి మీకెట్లా తెలిసింది?' ఆశ్చర్యంగా అడిగాను నేను.

'పోనీయండి' నవ్వుతూ అతను 'ప్రస్తుతం ప్రశ్న హీమోగ్లోబిన్ గురించి. నేను కనుగొన్న విషయంయొక్క ప్రాముఖ్యాన్ని మీరు గుర్తించారు గదూ?'

'ఆసక్తికరంగా ఉంది, రసాయనికంగా, సందేహం లేదు' జవాబిచ్చాను. 'కానీ ప్రాక్టికల్‌గా...'

'అదేమిటయ్యా! గడిచిన సంవత్సరాల్లో మెడికోలీగల్ రంగంలో



అన్నిటికన్నా ప్రాక్టికల్ పరిశోధన ఇదే. రక్తపు మరకల విషయంలో సరయిన పరీక్షగా ఇది నిలుస్తుందని అనిపించడం లేదా? ఇలారా ఒకసారి!' అతను ఆత్రంగా నన్ను కోటుచేతులు పట్టుకుని లాగసాగాడు. తాను పని చేస్తుండిన బల్ల దగ్గరకు లాక్కుపోయాడు. 'కొంచెం తాజారక్తం తీద్దాం' అంటూ తన వేలిని బొడ్కిన్‌తో పొడిచాడు. వచ్చిన రక్తం చుక్కను పైపెట్‌లోకి లాగాడు. 'ఈ కొంచెం పాటి రక్తాన్ని ఒక లీటరు నీటిలో కలుపుతాను. వచ్చిన మిశ్రమం నీటిలాగే ఉందని కనబడుతున్నది గదా! రక్తం అందులో పదిలక్షల వంతు కన్నా ఎక్కువ ఉండదు. అయినాసరే, లక్షణంగా రియాక్షన్ కనపడు తుందనడానికి నాకయితే సందేహం లేదు.' ఈ మాటలంటూ అతను ఆ పాత్రలోకి తెల్లని స్ఫటికాలేవో వేశాడు. తరువాత రంగులేని ద్రావకం కొన్ని చుక్కలు కలిపాడు. క్షణాల్లో ద్రావణం రంగు తిరిగింది. అడుగున బ్రౌన్ రంగు ధూళి చేరసాగింది.

'హాహా' అరిచాడతను. చిన్నపిల్లవాడు కొత్తబొమ్మతో లాగ గొప్ప సంతోషం కనబరిచాడు. 'ఏమిటి మీ అభిప్రాయం?' అడిగాడు.

'పరీక్ష చాలా సున్నితంగా ఉన్నట్టుంది' రిమార్క్ చేశాను.

'బ్యూటిఫుల్! బ్యూటిఫుల్! పాత గ్వాయియకమ్ పరీక్ష చికాకుగాను, అస్థిరంగానూ ఉండేది. రక్తకణాల కోసం మైక్రోస్కోపులో వెతకడంకూడా అంతే. రక్తం మరకలు కొన్ని గంటల క్రిందటివయితే రెండవ పరీక్ష పద్ధతి

పనికే రాదు. ఇప్పుడు, ఇది రక్తం పాతదిగానీ, కొత్తదిగానీ, చక్కగా పనిచేసేట్లు ఉంది. ఈ పరీక్షను యింతకు ముందే కనుగొని ఉంటే, ఈ భూమిమీద ప్రస్తుతం నడుస్తున్న వందలాదిమంది ఎప్పుడో తాము చేసిన నేరాలకు శిక్ష అనుభవించి ఉండేవారు.'

'అవశ్యంగా!' నేను గొణిగాను.

'క్రిమిల్ కేసులు వరుసబెట్టి ఒక విషయం మీద మడతపడుతున్నాయి. నేరం జరిగిన నెలల తరువాత ఒక మనిషిని ముద్దాయి అంటారు. అతని దుస్తులు, మిగతా గుడ్డలను చూస్తారు, వాటి మీది మరకలను కనుగొంటారు. అవి రక్తం మరకలా, బురద మరకలా, తుప్పు మరకలా, పండ్ల మరకలా, ఇంతకూ ఏమిటవి? ఈ ప్రశ్న నిపుణులను తికమక పెడుతుంది. ఎందుకూ? నమ్మదగిన పరీక్ష లేదు గనుక. ఇప్పుడు ఒక షెర్లక్ హెూమ్స్ పరీక్ష మనకుంది. ఇక మీద ఎలాంటి కష్టమూ ఉండదు.'

అతను మాట్లాడతుంటే కళ్లు మెరుస్తున్నాయి. అతను చేతిని ఎదమీద ఉంచుకుని ముందుకు వంగాడు. అతను ఊహించుకున్న జనసమూహం ముందు అభివాదం చేస్తున్నట్టు!

'మీకు అభినందనలు అందించవలసి ఉంది' నేనన్నాను, అతని ఉత్సాహం నాకు బాగా ఆశ్చర్యంగా ఉంది.

'పోయినేడు ఫ్రాంక్‌ఫోర్డ్‌లో ఫన్ బిషాఫ్ కేస్ ఉంది. ఈ పరీక్షే గనుక ఉండి ఉంటే అతను తప్పకుండా ఉరికంబం ఎక్కి ఉండేవాడు. అలాగే బ్రాడ్‌ఫర్డ్ మేస్త్రీ, దుర్మార్గుడు. మ్యుల్లర్ మరొకడు, ఇంకా మాంట్‌పెలియర్‌లో లె ఫెవ్రె, న్యూ ఆర్లియన్స్ వాడు శామ్సన్. నేను ఇరవయి కేసులు చెప్పగలను. అన్నిటిలోనూ ఇది నిర్ణయం ఇచ్చి ఉండగలిగేది.

'నువ్వు నేరాల కాలెండర్ లాగున్నావు. అట్లా ఒక పత్రిక ప్రారంభించ వచ్చు. దాన్ని 'పోలీస్ న్యూస్ ఆఫ్ పాస్ట్' అనవచ్చు' అన్నాడు స్టాంఫర్డ్ నవ్వుతూ.

షెర్లక్ హెూమ్స్ వెంటనే అందుకున్నాడు, 'దాన్ని ఆసక్తికరంగా రూపొం దించవచ్చు.' అంటూ తన వేలిగాయం మీద చిన్న ప్లాస్టర్ అంటిస్తూ కొనసాగించాడు, 'నేను జాగ్రత్తగా ఉండాలి. విషాలతో ఆడుతూ ఉంటానాయె' అంటూ నా వేపు తిరిగాడు. మాట్లాడుతూనే చేయి జాపాడు. దానిమీద ప్లాస్టర్ ముక్కలు చాలానే అతికించి ఉన్నాయని గమనించాను. వాటి రంగు వెలిసి ఉంది, రసాయనాల కారణంగా!

'మేమిక్కడికి పని మీద వచ్చాము' స్టాంఫర్డ్ అన్నాడు ఒక ఎత్తయిన ముక్కాలిపీట మీద కూచుంటూ. కాలితో మరొకదాన్ని నావేపు నెట్టాడతను. ఈ నా మిత్రుడు ఇక్కడ స్థిరపడాలనుకుంటున్నాడు. నీవు, నీతో గదులను షేర్ చేసేవారు లేరని ఫిర్యాదు చేస్తుంటివి. అందుకే ఇద్దరినీ కలుపుదామ నుకున్నాను.'

షెర్లక్ హెూమ్స్ నాతో కలిసి ఉండడానికి సంతోషపడుతున్నట్టు కని పిచింది. 'నాకు బేకర్ స్ట్రీట్‌లోని ఒక సూట్ దొరికింది. మనకది బాగా కుదరుతుంది. మీకు పొగాకు ఘాటువాసన ఫరవాలేదనుకుంటాను' అన్నాడతను.

'నేనెప్పుడూ 'షిప్స్' కాలుస్తాను' జవాబిచ్చాను.

'బాగుంది. ఇక మామూలుగా నాచుట్టూ రసాయనాలుంటాయి. అప్పుడప్పుడు ప్రయోగాలు చేస్తుంటాను. అది మీకు చికాకుగా ఉంటుందా?'

'ఎంతమాత్రం ఉండదు'

'అయితే చూడనివ్వండి- నాలో యింకా ఏమేం లోపాలున్నాయి? నేను ఒక్కోసారి మూడ్‌లోకి పోతాను. కొన్ని దినాలపాటు నోరు తెరవను. నేనలాగున్నప్పుడు మీరు నన్ను అపార్థం చేసుకోకూడదు. నన్నట్లా వదిలేస్తే, త్వరలోనే మామూలవుతాను. ఇప్పుడిక మీరు నాకు చెప్పడానికి ఏమయినా ఉందా? ఇద్దరు మనుషులు కలిసి ఉండబోతున్నారంటే, ఒకరి సంగతులు మరొకరికి తెలిసి ఉండడం మంచిది గద'.

ఈ క్రాస్ ఎగ్జామినేషన్‌కు నేను నవ్వాను. 'నా దగ్గర ఒక బుల్‌పప్ ఉంటుంది. నా శరీర స్థితి బాగులేదు గనుక తగాదాలు నాకు పడవు. నేను ఎప్పుడు పడితే అప్పుడు నిద్రలేస్తాను. పైగా నాకు గొప్ప బద్ధకం. ఆరోగ్యంగా ఉన్నప్పుడయితే నాకు మరొక సెట్ దుర్గుణాలున్నాయి. ప్రస్తుతం మాత్రం ముఖ్యమయినవి ఇవే.

'వయోలిన్ వాయిస్తే మీకది తగాదాలలోకి లెక్కవుతుందా?' ఆత్రంగా అడిగాడతను.

'అది వాయించే వారిని బట్టి ఉంటుంది. బాగా వాయించిన వయోలిన్ దేవతల విందు–బాగా వాయించకుంటే–'

'సరే. బాగుంది' అతను సంతోషంగా నవ్వాడు. 'అయితే విషయం కుదిరినట్టే. గదులు మీకు నచ్చితేనేలెండి.'

'ఎప్పుడు చూద్దాం?'

'రేపు మధ్యాహ్నం యిక్కడికే రండి. ఇద్దరమూ కలసి వెళ్లి అంతా చక్కబెడదాము'

'సరే– సరిగా మధ్యాహ్నం' షేక్ హ్యాండ్ చేస్తూ నేను అన్నాను.

అతడిని రసాయనాలతో పనికి వదిలేసి, ఇద్దరమూ నా హోటేల్ వేపు నడిచాము.

'అన్నట్టు, నేను ఆఫ్ఘానిస్తాన్ నుంచి వచ్చానని అతనికి ఎట్లా తెలిసింది?' ఒక్కసారిగా ఆగుతూ అడిగాను.

నా సహచరుడు ఒక గూఢమయిన నవ్వు నవ్వాడు. 'అది అతని చిన్న ప్రత్యేకత. అతను సంగతులు ఎట్లా తెలుసుకుంటాడని తెలుసుకునేందుకు చాలామంది ప్రయత్నించారు' అన్నాడు.

'అంతా రహస్యం గదా?' చేతులు రుద్దతూ నేను అన్నాను. 'చిత్రమయిన పరిస్థితి. మా యిద్దరినీ కలిపినందుకు నీకెంతో కృతజ్ఞుడిని.

మానవజాతికి సరయిన పరిశీలనంటే మనిషే తెలుసా?'

'అయితే నీవతడిని పరిశీలించాలి' సెలవు తీసుకుంటూ స్టాంఫర్డ్ అన్నాడు. అతనొక చిక్కుముడి అని తెలుసుకుంటావు. అతను మాత్రం నీ గురించి చాలా తెలుసుకుంటాడు. పందెం. సెలవు'

'సెలవు' జవాబిచ్చాను. హోటేల్ వేపు నడిచాను నా కొత్త పరిచయస్తుడు ఆసక్తికరమయిన వ్యక్తి.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/A+Study+In+Scarlet**

* * *